ప్రజాశక్తి

శుక్రవారం 27 డిసెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఊరూవాడ బెల్టు షాపులు




- అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఏర్పాటు
- ఒక్కో గ్రామంలో ఐదారు చోట్ల విక్రయాలు
- అధికారుల ప్రేక్షక పాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మద్యం విక్రయాలు జోరు పెరుగుతోంది. ఊరూవాడ బెల్టు షాపులు ఏర్పాటు అయ్యాయి. గుంటూరు జిల్లాలో 127, పల్నాడు జిల్లాలో 129 దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేశారు. వీటిల్లో టిడిపి, వైసిపికి చెందిన అనేక మంది నాయకులు సిండికేట్లుగా మారి వ్యాపారంలో పాలు పంచుకున్నారు. ప్రధానంగా అధికార పార్టీ నాయకులు కొంతమంది లైసెన్సు పొందిన వ్యాపారుల నుంచి వచ్చిన లాభంలో 30 శాతం తమకు ఇవ్వాలని పట్టుపట్టినట్టు బహిరంగంగానే విమర్శలు వచ్చాయి. తమ పార్టీ కార్యకర్తలకు ఉపాధి చూపించాలనే ఉద్దేశంతో బెల్టు షాపులు పెట్టుకునేందుకు గ్రామానికి ఐదారుగురికి అవకాశం ఇచ్చినట్టు తెలిసింది. మొత్తంగా మద్యం వ్యాపారంలో అధికార పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వంలో నూతన విధానం అమలులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పూర్తి స్థాయిలో పట్టు సాధించారు. అధికారులు ఎక్కడా దాడులు చేయకూడదు. చూసిచూడనట్టు పోవాలని ప్రజా ప్రతినిధులు హుకుం జారీ చేస్తున్నారు.

కేవలం మండల కేంద్రం, పట్టణ ప్రాంతాలు, అతి ముఖ్యమైన కూడలి ప్రాంతాల్లో లైసెన్సు దుకాణాలు ఏర్పాటు కాగా తాజాగా గ్రామాలు, పట్టణాల్లోని శివారు ప్రాంతాలు, అనధికారిక ప్రాంతాల్లో బెల్టు షాపులు ఏర్పాటయ్యాయి. ఈ నేపథ్యంలో రెండు జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు మూడు నుంచి నాలుగు వేల దుకాణాల ఏర్పాటయ్యాయని తెలిసింది. వీటిపై ఎక్సైజ్ అధికారులు చూసిచూడనట్టు వెళ్లాలని పలువురు ప్రజా ప్రతినిధులు హుకుం జారీ చేసినట్టు తెలిసింది. బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే బెల్టు తీస్తామని సిఎంతో సహా పలువురు మంత్రులు హెచ్చరికలు చేసినా అవ్వన్నీ ఉత్తుత్తి మాటలేనని తేలిపోయింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేసే మద్యం దుకాణ దారుల లైసెన్సును సస్పెండ్ చేస్తామని తొలుత అధికారులు ప్రకటించారు. అధికారుల నియంత్రణ లేకుండానే ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో బెల్టుషాపులు ఏర్పాటు అవుతున్నాయి. నూతన మద్యం విధానం అమలులోకి వచ్చిన రెండు మూడు వారాల వరకు కొంత కఠినంగా ఉన్నట్టు కన్పించినా గత నెల రోజుల్లో కాలంలో ఇందుకు భిన్నంగా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి.

బెల్టు షాపు ఏర్పాటు చేస్తే బెల్టు షాపులు నిర్వహించకూడదని, నిర్వహిస్తే కేసులు నమోదు చేయాలని, తొలి తప్పుగా రూ.లక్ష పూచికత్తుతో బైండోవర్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణం వారే బెల్టు షాపు నిర్వహిస్తే వారి లైసెన్సులు సస్పెండ్ చేయాలన్నారు. లైసెన్సు దారుడికి రూ.5 లక్షల జరిమానా విధించాలని ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే రెండోసారి తిరిగి మళ్లీ పట్టుబడితే శాశ్వతంగా మద్యం దుకాణం లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. మద్యం దుకాణదారులు ఎవ్వరూ ప్రత్యక్షం, పరోక్షంగా కూడా బెల్టు షాపులు నిర్వహించరాదని ఉత్తర్వులు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.



జెస్సీరాజ్‌కు పతకాన్ని మెడలో వేస్తున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్రు, అవార్డుతో జెస్సీరాజ్

రాష్ట్రపతి చేతులు మీదుగా జెస్సీరాజ్‌కు అవార్డు



▶ 2లో

ఏర్పాట్లపై ఎస్పీ సతీష్‌కుమార్‌కు వివరాలు చెబుతున్న ఇతర పోలీస్ అధికారులు

కానిస్టేబుల్ అభ్యర్థులకు 30న దేహదారుఢ్య పరీక్షలు

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్



సర్పిల్లో నిందితుడైన ఉపసర్పంచ్ వీరాంజి

కార్యదర్శిపై ఉపసర్పంచ్ దాడి

బిల్లులు పెట్టాలని వేధిస్తున్నాడని బాధితుని ఆవేదన, పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

బిల్లుల పెట్టాలంటూ తనపై ఉపసర్పంచ్ కోళ్ల వీరాంజి దాడి చేశారని మండలంలోని కొప్పుకొండ పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీను వినుకొండ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. శ్రీను కొప్పుకొండతండా పంచాయతీ కార్యిదర్శిగా అయిన శ్రీను కొప్పుకొండ పంచాయతీకీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో గత పనులకు సంబంధించి బిల్లుల పెట్టాలంటూ ఉపసర్పంచ్ తనను ఒత్తిడి చేయడంతోపాటు అవమానకరంగా మాట్లాడుతూ వేధిస్తున్నారని పేర్కొన్నారు. తాను రెండు నెలల కిందటే విధుల్లో చేరానని, వివరాలేమీ తెలియమని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చేస్తానని చెబుతున్నా వినకుండా ఇబ్బందులు పెడుతున్నాడని చెప్పారు. ఈ క్రమంలో గురువారం గ్రామ

▶ 2లో

పెంచిన టోల్‌ట్యాక్స్ రద్దు చేయాలని నేడు నిరసన

▶ 5లో

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని జిఎంసి ఎదుట సిఐటియు ధర్నా

నేటి నుండి వర్సిటీలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు

▶ 8లో

31న యలమందకు చంద్రబాబు

సామాజిక పింఛన్ల పంపిణీకి హాజరుకానున్న ముఖ్యమంత్రి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సామాజిక పింఛన్ల పంపిణీ కోసం 31న నరసరావుపేట మండలం యలమంద గ్రామానికి సిఎం చంద్రబాబు రానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలం, సభా వేదిక, వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలు పరిశీలించారు. అనంతరం స్థానిక కళ్యాణ మండపంలో అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో జెసి సూరజ్ ధనుంజయ్ గనోరే,

▶ 2లో



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాయకులు

హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిషనర్ కె.షమీకి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 26 తేదీన మొదలైన సమ్మె 17 రోజుల కొనసాగిందని, ప్రభుత్వం దిగివచ్చి పలు హామీలిచ్చిందని గుర్తు చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, చనిపోయిన వారికి మట్టి ఖర్చులు, తదితర అంశాలను ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఈ హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు నెరవేర్చక పోగా జీతాలు కూడా సకాలంలో ఇవ్వటం లేదని చెప్పారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు జె.రాజ్‌కుమార్, రాజశేఖర్, ప్రభుకుమార్, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

ప్రత్తిపాడులో నేడు వైసిపి పోరుబాట

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



విద్యుత్ ఛార్జీల బాదుడుపై వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పోరుబాట పేరుతో నిరసన చేపట్టనున్నట్లు ఆయన కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన జారీ అయ్యింది. ప్రజలపై రూ.వేల కోట్ల భారం మోపుతున్న కూటమి ప్రభుత్వంపై నిరసన స్వరం వినిపించేందుకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రత్తిపాడులోని మల్లాయపాలెం సెంటర్ వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి, నిమ్మగడ్డవారిపాలెం రోడ్డులోని విద్యుత్ శాఖ ఎఇ కార్యాలయం వకు సాగుతుందని, అనంతరం అధికారులకు వినతిపత్రం ఇస్తామని ప్రకటనలో పేర్కొన్నారు. నిరసనలో నియోజకవర్గంలోని ప్రజలు, వైసిపి శ్రేణులు భారీగా పాల్గొనాలని కోరారు.

కార్యదర్శిపై ఉపసర్పంచ్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, తాను కార్యాలయంలో ఉండగా ఉపసర్పంచ్ వచ్చి తన చొక్కా పట్టుకొని బయటకి ఈడ్చి దాడి చేశాడని చెప్పాడు. ఇదిలా ఉండగా నిందితుడు వీరాంజిపై గతంలోనూ పలు ఆరోపణలున్నాయి. చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నాడని ఫిర్యాదు కచేసిన వారిపైనా దాడి చేశాడని, ఇదే అంశంపై మీడియాపైనా దురుసుగా వ్యవహరించారని, వీటితోపాటు పలు వివాదాల్లోనూ ఉన్నారనే ఆరోపణలున్నాయి.



దాడికి గురైన పంచాయతీ కార్యదర్శి శ్రీను

కానిస్టేబుల్ అభ్యర్థులకు 30న దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ మొదలగు పరీక్షల నిర్వహణకు అనువుగా గుంటూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వసులను జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ గురువారం పరిశీలించారు. దేహదారుఢ్య పరీక్షలను 30న నిర్వహించనున్న నేపథ్యంలో అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు పరీక్షలు ముగించుకుని తిరిగి వెళ్లే వరకూ ప్రతి పరీక్ష ఘట్టాన్ని వారికి అర్థమయ్యే రీతిలో సూచించేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు, ఛాతీ, ఎత్తు కొలతలు పరీక్ష, అనంతరం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ విధులకు కేటాయించబడిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ మాట్లాడారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విధులు నిర్వహించడంపై పలు సూచనలు చేశారు. పరిశీలనలో అదనపు ఎస్పీలు జి.వి.రమణమూర్తి, కె.సుప్రజ, హనుమంతు, డీఎస్పీలు సీతారామయ్య, అజీజ్ పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు అదనంగా కొత్తగా మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వగా వారికి ఈనెల 30న పరీక్షలు నిర్వహించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి.

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి



కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రసిద్ధ నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మనీ తదితర దేశాల నుండి కళాకారులు నాట్య ప్రదర్శనలతో సిద్ధేంద్రుడు నీరాజనాలు అందుకోనున్నారన్నారు.కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కేంద్ర సాంస్కృతిక శాఖ, రాష్ట్రానికి చెందిన క్రియేటివ్ అండ్ కల్చరల్ కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్ని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు బాయిలర్స్, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, ఇతర మంత్రులు, శాసనసభ్యులు ప్రారంభించనున్నారని తెలిపారు. ఉత్సవ



కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగచలపతి (వెంకు), కమిటీ సభ్యుల పర్యవేక్షణలో తొలి రోజైన 27వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, 7 గంటలకు నాట్యశిక్షణ శిబిరం, 9 గంటలకు 50 అడుగుల పతాక స్వాపం ఆవిష్కరణ, 9:30 గంటల నుంచి సదస్సులు, రాత్రి 11 గంటల వరకు నాట్య ప్రదర్శనలు ఉంటాయని, 28వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, నాట్య శిక్షణ శిబిరం, సెమినార్ పుస్తకావిష్కరణ, అతిథుల ఉపన్యాసాలు, కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఉంటాయని.చివరి రోజైన 29 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి నగర సంకీర్తన,నాట్య శిక్షణ, సాయంత్రం 2 వేల మంది కళాకారులతో మహా బృందనాట్యం ఇతర ప్రదర్శనలు ఉంటాయన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే స్వర్ణోత్సవాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడికి గుర్తింపుతో ప్రతి ఒక్కరూ గర్వపడేలా విజయవంతం చేయాలన్నారు. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే కళాకారుల ప్రదర్శనలకు అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ముగింపు కార్యక్రమంలో ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

31న యలమందకు చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

డిఆర్ఒ మురళి, ఆర్‌డిఒ కె.మధులత, టిడిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సిఎం చంద్రబాబు పర్యటన గురజాల నియోజకవర్గంలోని పులిపా డులో ఉంటుందని ఇటీవల ప్రకటించారు. అనంతరం నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామాన్నీ పరిశీ లించారు. చివరికి యలమంద గ్రామాన్ని ఖరారు చేశారు. పుటిపాడులో కార్యక్రమాన్ని సామాజిక సమీకరణ నేపథ్యంలో రద్దు చేసి యలమందను ఎంచుకున్నట్లు తెలిసింది. రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామంలోనూ సిఎం పర్యటిస్తారని ప్రచారం కాగా కలెక్టర్ ఎస్పీలు ఆ గ్రామాన్ని పరిశీలించారు. హెలీప్యాడ్‌కు అనువైన స్థలం లేకపోవడం, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగ్గట్టుగా గ్రామ విస్తీర్ణం లేకపోవడం, హాజరయ్యే ప్రజలకు సదుపాయాల కల్పనకు వీలుకాని నేపథ్యంలో చివరికి యలమంద గ్రామాన్ని నిర్ణయించారు.



ఏర్పాట్లపై సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు, వేదికపై కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

వంగవీటి మోహనరంగకు నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా విలేకర్లు

వంగవీటి మోహనరంగ వర్థంతి సందర్భంగా పలుచోట్ల ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా నరసరావుపేటలో రాధా రంగా మిత్రమండలి, కాపు సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించగా ఎమ్మెల్యే అరవిందబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గుంటూరు రోడ్డు, పల్నాడు రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, బరంపేట, పల్నాడు రోడ్డు చెక్ పోస్ట్ తదితర ప్రాంతాల్లోని విగ్రహాలకు పూలమాలలేశారు. ప్రధాన వీధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. పాతూరులో విగ్రహాన్ని ఆవిష్కరించారు. సత్తెనపల్లిలో విగ్రహానికి ఎపిపి బగ్గి నరసింహారావు పూలమాలేశారు. మాతృశ్రీ మొల్ల మాంబ వృద్ధాశ్రమం, ఆదరణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలోని మహానటి సావిత్రి వర్ధంతి సందర్భంగా సావిత్రి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ సుమన్, కె.శ్రీనివాస్, డి.తిరుపతిరావు, ఎ.రత్నం, వెంకటనారాయణ, ఎంవి రాఘవ, బి.కేశవ, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. రఘురామ్ నగర్ ప్రజావేదిక, వడ్డవల్లిలో, తెలగసంఘం హాస్టల్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. టిడిపి నాయకులు కె.వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు ఎస్.కొండలు,



నరసరావుపేటలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

టి.భావన్నారాయణ, వై.రామస్వామి, సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమరావతి మండలం మల్లాదిలో విగ్రహానికి బి.హనుమంతరావు, వైసిపి నాయకులు పూలమాలలేశారు. దాచేపల్లిలోని జనసేన కార్యాలయంలో నివాళులర్పించగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాములు కిషోర్ మాట్లాడారు. కె.మధు, జె.సుబ్బయ్య, బి.రమేష్, బి.నాగేశ్వరరావు, బి.నాగరాజు, ఎం.నరసింహారావు, జి.కార్తీక్, క్రాంతి, మహేష్, హరీష్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవల విస్తరణ

వ్యక్తిగత, గృహ రుణాలు పెంపుదల - ది కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక మారిస్ పేట లోని శ్రీ చంద్ర మౌళేశ్వర స్వామి వారి దేవస్థాన మండపం లో గురువారం ది తెనాలి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ మంగమూరి హరిప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాంకు అభివృద్ధి, బ్యాంకు వ్యాపార పరిధిని విస్తరిస్తూ ఖాతాదారుల లోన్ తదితర అంశాలపై చర్చించారు. 2024 జూన్ 1 నుంచి నవంబర్ 30 2024లో నూతనంగా చేర్చుకున్న ఏ తరగతి సభ్యుల వాటాధనం వాపస్, బ్యాంకు బైలా లో సవరణలు, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత లోన్లను రూ. 2 నుంచి రూ. 5 లక్షల కు పెంచుతూ తీసుకున్న నిర్ణయం, అలాగే ఇంటి లోన్ కు సంబంధించి రూ. 15 లక్షల నుంచి రూ. 22 లక్షల వరకు లిమిట్ పెంచుతూ తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. అనంతరం సర్వసభ్య సమావేశం అజెండాలోని ముఖ్య అంశాలను సభ్యులు ఆమోదించారు. బ్యాంక్ డైరెక్టర్లు కొణిదన నాగేంద్రరావు, దొప్పలపూడి శ్యాంసన్, సెక్రటరీ కెవివి అమర్నాథ్, బ్యాంక్ మాజి డైరెక్టర్లు జాస్తి నాగేంద్ర కుమార్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ సంఘం డైరెక్టర్ జొన్నాదులు మహేష్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, మాజి మున్సిపల్ చైర్పర్సన్ పండేల వెంకట్రావు, కౌన్సిలర్ దివి అనిత, టిడిపి నాయకులు తాడిబోయిన హరిప్రసాద్ బ్యాంక్ నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బ్యాంక్ అధ్యక్షులు మంగమూరి హరిప్రసాదరావు తదితరులు

ఉపాధి కల్పనలో కుమార్‌పంప్స్ మెరుగైన సేవలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : కుమార్ పంప్స్ వ్యవస్థాపకులు కొత్త సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్ కుమార్ పంప్స్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన అభినందన సభలో సాంబిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంతో పాటు, సామాజిక సేవలోనూ సుబ్రహ్మణ్యం రాణించడం అభినందనీయమన్నారు. ఎంతోమంది ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఆయనకు పెట్టింది పేరన్నారు. రైతులకు నాణ్యమైన పంప్ సెట్లను అందించటంలో దేశ వ్యాప్తంగా ఖ్యాతి ఘడించారని తెలిపారు. ఆయన సేవలు మరింతగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

Before the Honourable District Consumer Redressal Commission-1, Visakhapatnam
IA 320/2024, 321/2024 in CC No. 9/2024

Between
Bhagavathula Sankara Rao
Visakhapatnam, ... Complaintant
And
K. Durga Dinesh, Proprietor ...Opp. Party
M/s. KVR Engineering Works,
Etukuru Road, Guntur - 522004
K. Durga Dinesh, Proprietor ...Opp. Party
M/s. KVR Engineering Works,
24-37-66, Sampath Nagar, Guntur - 522004, GST No.37EQSPK7001R1ZZ.

NOTICE

పై కేసులో మీకు పలుమార్లు గౌరవ న్యాయస్థానం వారి ద్వారా మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా నోటీసులను పంపినా, వాటిని మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక పై కేసు విషయం తెలిసి కూడా గౌరవ న్యాయస్థానం ముందు హాజరు కాకపోవడంచే గౌరవ న్యాయస్థానం వారు మీకు కోర్టు నోటీసును ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయమని ఆర్డరు వేసి మీ హాజరు కొరకు తేదీ 06-01-2025 నాటికి వాయిదా అయి వున్నది. కావున మీరు ఆ దినమున గౌరవ న్యాయస్థానం వారి ముందు ఉదయం 10 గంటలకు మీరు గాని, లేదా మీ వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలను, అభ్యంతరాలను ఉన్న యెడల గౌరవ కోర్టువారికి తెలియ జేసుకొనవచ్చును. లేనిఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానము అగునని ఇందు మూలముగా గౌరవ కోర్టువారు ఉత్తర్వులు ద్వారా తెలియచేయడమైనది.

By the order of the Court
Alamuru Aparna
Advocate, Visakhapatnam

పేపరు ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 25/2024

బిట్వీన్ :
నందిపాటి పున్నారావు .... వాది
ఎదిరి
పువ్వాడ సత్యనారాయణ .... ప్రతివాది
టు
ప్రతివాది : పువ్వాడ సత్యనారాయణ, తండ్రి : యోగేశ్వరరావు, వయస్సు 51 సం॥లు, హిందువు, ప్రాపర్టీస్, ఆర్/ఓ అంగలకుదురు గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ప్రోనోటు దావాలో ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ దావా సమన్లు ఇవ్వడమైనది. సదరు దావా సమన్లు ప్రకారం ది. 10-1-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 10-1-2025

గోన పుణ్యవతి
వాది తరఫు న్యాయవాది,
తెనాలి. సెల్ : 98852 51193.

పేద ప్రజలకు అండ ఎర్రజెండా : ముప్పాళ్ల

ప్రజాశక్తి - మంగళగిరి

పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. గురువారం రాత్రి మంగళగిరి సీపీఐ కార్యాలయం ఎదుట సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షత వహించారు. ముప్పాళ్ళ తన ప్రసంగాన్ని 100 సంవత్సరాల క్రితం భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర నినాదంతో సోషలిజం లక్ష్యంగా ఆవిర్భవించిందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు జరిపి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. మతోన్మాద విధానాల్ని భారతదేశంలో అమలు చేయడానికి పూనుకుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరావు, కంచర్ల కాసయ్యా, సిపిఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ పట్టణ ఇన్చార్జ్ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ పట్టణ నాయకులు నందం బ్రహ్మేశ్వర రావు, కె ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 70 సంవత్సరాల నిండిన సీనియర్ సిపిఐ సభ్యులను ఘనంగా సత్కరించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలో సిపిఐ శత జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాజధాని గ్రామాలైన రాయపూడి, మోదుగలంకపాలెం, వెంకటపాలెం తదితర ప్రాంతాల్లో పార్టీ జెండాలను నాయకులు ఎగురవేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా గౌరవ అధ్యక్షులు పచ్చల సాంబశివరావు మాట్లాడుతూ,సిపిఐ అనేక పోరాటాలు, ఉద్యమాలు చేపట్టి కార్మికుల,కర్షకుల హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్,జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీకి మద్దతు పలుకుతూ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసే చర్యలను అడ్డుకోకుండా మౌనం పాటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముప్పాళ్ల శివశంకరరావు, రాష్ట్ర నాయకులు కెవివి ప్రసాద్, జిల్లా నాయకులు కాబోతు ఈశ్వరరావు, కంభంపాటి దేవుని దయ,షేక్ నాగుల్ మీరా,మధిర పిచ్చయ్య,పి సుబ్బారావు,అనిల్, బాలయేసు, పాల్గొన్నారు.



మంగళగిరి సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల



తుళ్లూరులో జెండా ఆవిష్కరణ

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT :: SANGAREDDY
O.S No 202 OF 2023

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy ...Plaintiff
AND
M/s G.P.R Housing Private Limited and others ... Defendants

NOTICE

To,
D1. M/s G.P.R Housing Private Limited (CIN: U65993AP1992PTC013861)
A Company incorporated under the provisions of the Companies Act, 1956, having its registered office at 6-9-28:9/2, Arundelpet, Guntur, A.P. - 522 002
Represented by its Authorized Signatory .... Defendant No.1

Take notice that the petitioner/ plaintiff filed the above case OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on 20-01-2025 at 10.30 AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //

Sd/- M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd., Racharla Manjira Venkatesh, M. Iqbal Miya,
Advocates,
Plot No: 319 & 320, 2 nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
CELL :9966085554, 9440568267.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
IA. No. 1079 of 2023
IN
O.S No 202 OF 2023

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy ...Petitioner/ Plaintiff
AND
M/s G.P.R Housing Private Limited and others ... Respondents/ Defendants

NOTICE

To,
R1. M/s G.P.R Housing Private Limited (CIN: U65993AP1992PTC013861)
A Company incorporated under the provisions of the Companies Act, 1956, having its registered office at 6-9-28:9/2, Arundelpet, Guntur, A.P.- 522 002.
Represented by its Authorized Signatory .... Respondents/ Defendant No. 1

Take notice that the petitioner/ plaintiff filed the above case IA. No.1079 of 2023 IN OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on **20-01-2025** at **10.30** AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //

Sd/- M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd., Racharla Manjira Venkatesh, M. Iqbal Miya,
Advocates,
Plot No: 319 & 320, 2 nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
CELL :9966085554, 9440568267.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
IA. No. 1080 of 2023
IN
O.S No 202 OF 2023

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy .... Petitioner/ Plaintiff
AND
M/s G.P.R Housing Private Limited and others ... Respondents/ Defendants

NOTICE

To,
R1. M/s G.P.R Housing Private Limited (CIN: U65993AP1992PTC013861)
A Company incorporated under the provisions of the Companies Act, 1956, having its registered office at 6-9-28:9/2, Arundelpet, Guntur, A.P.-522 002
Represented by its Authorized Signatory .... Respondents/ Defendant No. 1

Take notice that the petitioner/ plaintiff filed the above case IA. No.1080 of 2023 IN OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on **20-01-2025** at **10.30** AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //

Sd/- M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd., Racharla Manjira Venkatesh, M. Iqbal Miya,
Advocates,
Plot No: 319 & 320, 2 nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
CELL :9966085554, 9440568267.

విద్యుత్ షాక్‌తో కేబుల్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం మాచవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. విప్పర్ల గ్రామానికి చెందిన పమిడిమర్రి ఖాదర్ భాషా(25) మాచవరం గ్రామంలో కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. రోజువారీ కేబుల్ మరమ్మతు పనుల నిమిత్తం ఆ గ్రామంలో ఓ ఇంటిలో విద్యుత్ మోటార్ పని చేయకపోవడంతో రిపేర్ చేస్తున్నారు. ఆ సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో ప్రక్కనే ఉన్న బావిలో పడిపోయి మృతి చెందారు. బావిలో పడిన ఖాదర్ భాషా మృతదేహాన్ని బయటకు తీసి విప్పర్ల గ్రామంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులకు, బంధువులకు సమాచారం అందజేశారు. మృతుడు అవివాహితరుడు. ఈ సంఘటనపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ అశోక్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VIII ADDITIONAL DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. No. 349/2015

Between :
Paruchuri Mohana Krishna ...Plaintiff
And
Krapa Kumara Prasad (died) and others ... Defendants

To
The defendants 6:
D6 Smt. Kakumanu Gayathri,
W/o Srinivasa Rao, R/o Gujjanagundla,
1st lane, Guntur District.

పై నెంబరు దావాలోని 6వ ప్రతివాదులకి శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా పై సమన్లు జారీచేసి యున్నారు. కావున పై నెంబరు దావాలోని 6వ ప్రతివాదికి ది. 31-12-2024వ తేది ఉదయం గం. 10.30 ని॥ లకు పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను, లేని యెడల పై నెంబరు దావాలో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

Vijayawada,
Date :20-12-2024.

Sri. M. Samba Siva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri. M. Koti Nagaiah,
Advocates,
D.No: 27-30-7, Akulavari street, Governorpet, Vijayawada -2.
Cell : 9948092920

పేపరు ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 180/2024 ఓ.యస్. నెం. 25/2024

బిట్వీన్ :
నందిపాటి పున్నారావు .... పిటీషనరు/వాది
ఎదిరి
పువ్వాడ సత్యనారాయణ .... రెస్పాండెంటు/ ప్రతివాది
టు
రెస్పాండెంటు/ప్రతివాది : పువ్వాడ సత్యనారాయణ, తండ్రి : యోగేశ్వరరావు, వయస్సు 51 సం॥లు, హిందువు, ప్రాపర్టీస్, ఆర్/ఓ అంగలకుదురు గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ప్రోనోటు దావాలోని ఐ.ఎ. నెం. 180/2024 Attachment Before Judgement పిటీషన్‌లో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు ఐ.ఎ. నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసులు ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారం ది. 10-1-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పై నెంబరు దావాలోని ఐ.ఎ. 180/2024 ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 10-1-2025

గోన పుణ్యవతి
వాది తరఫు న్యాయవాది,
తెనాలి. సెల్ : 98852 51193.



గాదె సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న ప్రజానాట్య మండలి నాయకులు, కార్యకర్తలు

ప్రజానాట్య మండలికి గాదె సుబ్బారెడ్డి మరణం తీరనిలోటు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గాదె సుబ్బారెడ్డి మరణం ప్రజానాట్య మండలికి తీరని లోటని ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు దుగ్గి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని రెంటపాళ్లలో ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు గాదె సుబ్బారెడ్డి సంతాప సభ గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గాదె సుబ్బారెడ్డి నాటక రచయితగా, దర్శకుడుగా ప్రజలను ఎంతో చైతన్యవంతం చేసేలా కళారూపాలు తీర్చిదిద్దారన్నారు. ప్రజానాట్య మండలి అభివృద్ధి కోసం, ప్రజా సాంస్కృతిక ఉద్యమ విస్తరణలో కీలకంగా పని చేశారని అన్నారు. కార్యక్రమంలో బి.రామారావు, డి.ప్రభాకర్‌రావు, డి.సుజాత, జె.గణేష్, సౌజన్య పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తున్న రైతులు

రీసర్వే సమస్యలపై రైతుల వినతి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సమగ్ర భూ సర్వే చేసినా రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదని సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అన్నారు. మండలంలోని రెంటపాళ్లలో రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించగా రీసర్వే సమస్యలపై రైతులు సిపిఎం ఆధ్వర్యంలో విన్నవించారు. తహశీల్దార్ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రైతులు ఆన్‌లైన్ సమస్యలు, భూమి సరిహద్దులు, భూమి హెచ్చుతగ్గులను పరిష్కరించలేదని, అధికారులు తక్షణమే సర్వే చేయించాలని కోరారు. కార్యక్రమంలో బి.రామారావు, ఎం.శివరాం, డి.తాతారావు, పాల్గొన్నారు.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు వైద్యశిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక కొత్తపేట కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆవరణలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ జె.అరవింద్ బాబు మాట్లాడుతూ తమ బ్యాంకు 25 ఏళ్ల వేడుకల్లో భాగంగా పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పివి చలపతిరావు, దంత వైద్యులు ఘంటసాల నవీన్ కుమార్ ద్వారా శిబిరం నిర్వహించినట్లు చెప్పారు.



బురద రోడ్లు.. దోమల బెడద.. పాముల భయం..

గుడిపూడి ఎస్టీ కాలనీవాసుల ఆవేదన - వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలన

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

పాలకులు మారిన మా కాలనీ పరిస్థితి మాత్రం మారటం లేదని, రోడ్లు, సైడు కాల్వలు లేక దోమలు, పాముల భయంతో బతుకుతున్నామని మండలం లోని గుడిపూడి ఎస్టీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రానికి పిల్లల్ని పంపాలన్నా యాతన పడుతున్నామని చెప్పారు. కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురువారం పర్యటించగా కాలనీవాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. విద్యుత్ స్తంభాలు లేవన్నారు. బురదలోనే తిరుగుతున్నామని, రోడ్ల స్థలంలో గడ్డి పొదలు పెరిగాయని, కాలనీ నుండి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి పిల్లల్ని పంపాలంటే ఆటోకు నెలనెలా రూ.600 ఖర్చవుతోందని, ఈ భారం తామెలా భరించగలమని ఆవేదనకు గురయ్యారు.



ఎస్టీ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఇక్కడి పరిస్థితులు బాగోక రోగాల బారిన పడుతున్నామని, పెరిగిన కుటుంబ ఖర్చులతో అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ సుమారు 400 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన కాలనీలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. కనీసం నడవడానికి రోడ్లు కూడా లేకపోవడంతో మోకాళ్ల లోతు గుంతల్లో నడవలేక పోతున్నారని, గేదెలు తొక్కిడితో కూడిన గడ్డిని వేసుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తారు రోడ్డు నుండి కాలనీలోకి వెళ్లే రోడ్లు 20కు పైగా ఉండగా ఒక్క సిసి రోడ్డు మాత్రమే వేశారని తెలిపారు. కాలనీ మధ్యలో ఉన్న ఒక మెయిన్ రోడ్డు మినహా మిగతా రోడ్లు వెంబడి విద్యుత్తు స్తంభాల్లేక కడ్డీలు, ఇతర సిమెంట్ వాటికి కరెంటు తీగలను వేలాడుతున్నాయని, బలమైన గాలి వీస్తే ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. వందల కుటుంబాలు జీవిస్తున్న కాలనీని ప్రభుత్వాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు విస్మరించడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు, జె.భగత్, బి.శివయ్య పాల్గొన్నారు.

సమ్మెను నివారించి చదువులను సాగనివ్వండి

జీతం, ఇతర సమస్యలపై 34 రోజులుగా ఆందోళనలో ఔట్‌సోర్సింగ్ టీచర్లు - కంగారు పడుతున్న పదో తరగతి విద్యార్థులు

ప్రజాశక్తి- రెంటచింతల



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న టీచర్లు 34 రోజుల నుంచి సమ్మెలో ఉన్నారు. ఈ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 22 మంది చదువుతున్నారు. ఇంగ్లీషు, మ్యాథ్స్, సోషల్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్లు నవంబర్ 22 నుంచి విధులకు దూరమైన నేపథ్యంలో ఈ ప్రభావం తమపై పడుతుందని విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కంగారు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల నుంచి సోషల్, సైన్స్‌కు సంబంధించి ముగ్గురు టీచర్లను కేటాయించగా ఇద్దరు మాత్రమే విధుల్లో హాజరయ్యారు. మార్చి 15 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన సబ్జెక్టుల టీచర్లు సమ్మెలో ఉండటం చదువుపై తీవ్ర ప్రభావం పడింది. మాచర్ల నియోజకవర్గంలో కారంపూడి 2, విజయపురి సౌత్ 1, రెంటచింతల ఒకటి, మొత్తం నాలుగు గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయి. ఔట్‌సోర్సింగ్ టీచర్ల జీతాలు పెంచాలని, కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించాలని, డీఎస్సీలో మినహాయింపు ఇవ్వాలని, 22 పిఆర్సీ ప్రకారం జీతాలు ఇవ్వాలని వీరు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని, వారు విధులకు వచ్చేలా మాట్లాడి తమ చదువులు సక్రమంగా సాగేలా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

9 నెలలుగా గౌరవ వేతనాల్లేని జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు

ప్రజాశక్తి - రెంటచింతల

జెడ్‌పిటిసి, ఎంపిటిసిలకు కొన్ని నెలలుగా గౌరవ వేతనం అందడం లేదు. ఫలితంగా వారంతా తీవ్ర నిరాశలో ఉన్నారు. మార్చి ఆఖరు వరకు గౌరవ వేతనం చెల్లించినా ఏప్రిల్ నుంచి రావడం లేదని, ఇప్పటికీ 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు. ఎంపీటీసీ సభ్యునికి రూ.3 వేలు, జెడ్‌పిటిసి సభ్యునికి రూ.6 వేలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి గ్రాంటు విడుదల కావాల్సి ఉందని, సిఎఫ్ఎంఎస్ పనిచేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. రెంటచింతల మండలం నుంచి 14 మంది ఎంపీటీసీలు, ఒక జెడ్‌పిటిసి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

నరసరావుపేటలో ది ఏలూరి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ది ఏలూరి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పనిచేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం అరండల్‌పేట బ్యాంక్ స్ట్రీట్‌లో ది ఏలూరి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి మాట్లాడారు. రైతులకు వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకి రుణాలిచ్చి ప్రోత్సహించాలని కోరారు. బ్యాంకు చైర్మన్ ఏలూరి గురవయ్య మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి బ్యాంకింగ్ రంగంలో రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు లోబడి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నరసరావుపేటలో 7వ శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, డిపాజిట్ షరతులు లేకుండా లాకర్, అన్ని బ్యాంకులకు నగదు లావాదేవీలు వంటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్న కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



వివరాలు వెల్లడిస్తున్న స్కూల్ యాజమాన్యం

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో ఈ నెల 28 నుండి 31 తేదీ వరకూ ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18వ జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలు జరగనున్నాయని కె- రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఈ పోటీలకు 15 రాష్ట్రాల నుండి క్రీడాకారులు, క్రీడాకారిణులు పాల్గొంటారని, పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరవుతారని తెలిపారు. పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బర్నబాస్, ఎపి ఫ్లోర్ బాల్ సెక్రటరీ కెజె జోసెఫ్, జాయింట్ సెక్రటరీ పి.సురేంద్ర, పల్నాడు జిల్లా ఫ్లోర్ బాల్ సెక్రటరీ - స్కూల్ పీడీ ఎం.కిషోర్‌బాబు, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, అకడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్ పాల్గొన్నారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని జిఎంసి ఎదుట సిఐటియు ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు బి ముత్యాలరావు

ప్రజాశక్తి-గుంటూరు

గత ఏడాది డిసెంబర్‌లో 16 రోజుల పాటు సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలకు సంబంధించి జిఒలు వెంటనే జారీ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని కోరుతూ గురువారం ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం ఒప్పందాలు చేసుకొని ఏడాది అవుతున్నా ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. రిటైర్మెంట్ చేసిన అవుట్‌సోర్సింగ్ కార్మికులకు 10 సంవత్సరాలు సర్వీస్ ఉంటే రూ.75వేలు, 10 ఏళ్లపైన సర్వీసు ఉంటే రూ.2వేలు కలిపి చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ప్రమాద మరణ నష్టపరిహారం రూ.7 లక్షలకు పెంచుతామని, మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు దహన సంస్కార ఖర్చులు రూ.20వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలు నేటికీ హామీలుగానే మిగిలాయని విమర్శించారు. ఇంజినీరింగ్ కార్మికుల పెంపుదలకు 9 మంది ఐఎఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్ట్ ఇంత వరకూ విడుదల చేయలేదన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు నగరపాలక సంస్థలో గత 10, 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న బదిలీ పారిశుధ్య కార్మికులను రోజువారి మస్టర్ కార్మికులుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. 12వ పిఆర్సిని వెంటనే ప్రకటించి మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు కూడా వర్తింపచేయాలని అన్నారు. ధర్నా అనంతరం నగరపాలక సంస్థ అదనపు కమిష నర్ చల్లా ఓబులేసుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుంభా శివయ్య, కాళంగి భాగ్యరాజు, కారసాల శౌరమ్మ, పచ్చల సామ్రాజ్యం, షేక్ రసూల్, అబ్దుల్ హలీమ్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సురేష్, భూలక్ష్మి, మీసాల వెంకటేశ్వర్లు, ఝాన్సీ పాల్గొన్నారు.

పెంచిన టోల్‌ట్యాక్స్ రద్దు చేయాలని నేడు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

టోల్ ప్లాజాలలో పెంచిన టోల్ ట్యాక్స్‌లు ఉపసంహరించుకోవాలని నేడు ఉదయం 10 గంటగలకు కాజా టోల్‌ప్లాజా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజి తెలిపారు. టోల్‌ప్లాజాలలో పెంచిన ట్యాక్స్‌లు రద్దు చేయాలని కోరుతూ గురువారం నల్లచెరువులోని మినీ లారీస్టాండ్, బస్టాండ్, ఎన్‌టిఆర్ బస్టాండ్ వద్ద గల ట్యాక్సీ స్టాండ్‌లలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 69 టోల్ ప్లాజాలు ఉంటే అందులో 65 టోల్ ప్లాజాలలో సింగిల్ ఎంట్రీ విధానాన్ని ప్రవేశ పెట్టారన్నారు. గతంలో ఒకసారి టోల్‌ఫీజు కడితే 24 గంటలు పనిచేసేదని ఇప్పుడు ఆ విధానం రద్దు చేసి, ఎన్నిసార్లు ప్రయాణిస్తే అన్ని సార్లు ఛార్జీలు వసూలు చేసే విధానం తెవటం అన్యాయమన్నారు. రవాణా కార్మికులపై ఈ నిర్ణయం తీవ్ర భారం మోపుతుందన్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయని, ఆర్‌టిఒ చలాన్ల ధరలు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో టోల్ చార్జీలు పెంచటం దారుణం అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు


లారీ డ్రైవర్లతో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు ఎన్ శివాజి

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని దశాబ్దం నుండి పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్ట సవరణల ద్వారా భారాలు మోపిందన్నారు. శుక్రవారం ఉదయం టోల్‌ప్లాజా వద్ద జరిగే నిరసనలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు రాజా రమేష్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు : నూతన సంవత్సరంలోనైనా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల ఐక్యవేదిక చైర్మన్ చాంద్‌భాషా కోరారు. గురువారం నగరంపాలెంలోని ఎపిజిఇఎ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చాంద్‌భాషా మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లించటంతో పాటు ఐ.ఆర్ కూడా ప్రకటించాలని, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, జనవరి రెండో తేదీన కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని అయోమయంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు ఊరట కలిగించే విధంగా ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు, జిపిఎఫ్ అడ్వాన్స్ బిల్లులు, ఏపీజీఎల్ఐ బిల్లులు, గ్రాట్యుటీ బకాయిలు తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ విడుదల చేసి ఉద్యోగులకు గందరగోళం నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్. రహిమాన్, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర కార్యదర్శి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌భాషా


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవి

గ్యాస్ లీకేజీతో ప్రమాదం


ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక గుజ్జనగుండ్ల పల్లెలోని చర్చి వద్ద గురువారం పుర్రె వెంకయ్య అనే వ్యక్తి ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఈఇంటిలో 12 మంది నివశిస్తున్నారు. గ్యాస్ లీకయ్యి మంటలు చెలరేగటం గ్రహించిన కుటుంబ సభ్యులు అందరూ కట్టు బట్టలతో దూరంగా వెళ్ళిపోయి, ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వటంతో,ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి హుటాహుటిన అక్కడకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణమే పరిహారం అందే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రజలందరూ వంట గ్యాస్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గళ్ళా మాధవి తెలిపారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-గుంటూరు

రోజు రోజుకి పెరుగుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై దష్టి సారించాల్సిన అవసరం ఉందని, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణకు కెఓపి ఫౌండేషన్ కషి అభినందనీయమని జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కెఓపి ఫౌండేషన్ వారు ఈ-వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 28న రతన్‌టాటా జయంతి సందర్భంగా కెఓపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బందావన్ గార్డెన్స్‌లోని క్రోమా షోరూమ్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అందిస్తే వారి పేరుతో ఒక మొక్కను నాటి, ఈ-సర్టిఫికెట్ అందిస్తారన్నారు. ఈ-వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, కావున నగర ప్రజలు తమ ఇంటిలోని వినియోగంలో లేని మొబైల్స్, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అందించి పర్యావరణ పరిరక్షణలో భాగాస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో కెఓపి ఫౌండేషన్ చైర్మన్ బి.నిశ్చల్, గుంటూరు రౌండ్ టేబుల్ 86 సభ్యులు జె.రాము, ఏ.రాకేష్, ఏ.వంశీ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్, తదితరులు


సిబ్బందితో మాట్లాడుతున్న బూసి వినీత

సఖి సెంటర్‌ను సందర్శించిన ఉమెన్ కమిషన్ సభ్యులు బూసి వినీత

ప్రజాశక్తి-గుంటూరు

ఎపి ఉమెన్ కమిషన్ సభ్యురాలు బూసి వినీత గుంటూరు లోని సఖి/వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. కార్యాలయ అడ్మినిస్ట్రేటర్ కె.శాంతిభూషణగోపి, ఇతర సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. బాధితులకు పరిహారం అందుతుందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భార్యా, భర్త గొడవల గురించి వచ్చిన బాధితులతో మాట్లాడి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యాలయంలోని అన్ని గదులు, షల్డర్‌ను తనిఖీ చేశారు.



మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ సునీత

'పల్లె పండుగ' పనులు వేగంగా చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో మంజూరు చేసిన పల్లె పండుగ పనులను వందశాతం పూరఇత చేయాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ అన్నారు. గురువారం మంజూరైన పనుల పురోగతిపై గుంటూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సిబ్బందితో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ జె.సునీతతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ క్యాటిల్ షెడ్స్ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నామని, అలసత్వం వీడి యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే సిసి రోడ్ల నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా గడువుతేదీలోగా నిర్మించాలని ఆదేశించారు. పల్లె పండుగ పనులన్నీ జనవరి 10వ తేదీ నాటికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకూ పూర్తి అయిన పనులకు స్టేజిల వారీగా బిల్లులు చెల్లించాలని అన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ జి.బ్రహ్మయ్య, డిఎలు, ఏఈలు, ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



తెనాలిలో విద్యుత్ బిల్లుల దహనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి శాంతినగర్ 23వ వార్డులో సిపిఎం నాయకులు గురువారం విద్యుత్ బిల్లులను తగులబెట్టారు. పాలకులారా మౌనం వీడండి ప్రజలగోడు పట్టించుకోండి అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యుత్ చార్జీలు భారం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలకు ఉరితాళ్ళు వేయెద్దని కరపత్రాలు పంపిణి చేస్తూ ప్రచారం నిర్వహించారు. స్థానికులతో కలసి చర్చి సెంటర్లో విద్యుత్ బిల్లులను తగల బెట్టారు. సిపిఎం తెనాలి కమిటి నాయకులు కెబి ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, కె రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలోన్లే ఛార్జీల బాదుడు



- విద్యుత్ భారాన్ని నిరసిస్తూ నేడు వైసీపీ పోరుబాట
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
అధికారంలోకి వస్తే 5 ఏళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచేది లేదని పదేపదే చెప్పిన కూటమి ప్రభుత్వం.. ఆరు నెలల కాలంలోనే రెండుసార్లు ప్రజలపై మోయలేని విధంగా విద్యుత్తు భారం మోపిందని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా వైసిపి పోరుబాటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు జరగనున్న ర్యాలీ చేపట్టనున్నామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గుంటూరు రోడ్డులో గల వైసిపి కార్యాలయంలో పోరుబాటకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల రూపంలో షాక్ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీల భారాన్ని మోపిందన్నారు. దీనికి నిరసనగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాటకు పిలుపునిచ్చినట్లు వివరించారు. డిసెంబర్ నెలలో వచ్చిన విద్యుత్ బిల్లులు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెరగడం, ఉచిత ఇసుక అమలు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు, వివిధ రంగాల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పెరిగిన విద్యుత్ బిల్లులు చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రతి యూనిట్ కు 61 పైసలు అదనపు భారం మోపుతోందని తెలిపారు.

ఏడాది నవంబర్ నుంచి 2026 జనవరి వరకు సర్దుబాటు చార్జీల భారం గృహ, వాణిజ్య సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు చెప్పారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీని విస్మరించి భారాలు మోపడం తగదని విమర్శించారు. వర్షాలతో వరి, మిర్చి, కంది పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రస్తుతం పంటల బీమాను కూటమి ప్రభుత్వం చేయలేదని, ఇన్పుట్ సబ్సిడీ ఎప్పుడు వస్తుందో తెలియదని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జ్పటీసీ సభ్యులు పి.చిట్టిబాబు, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, రొంపిచర్ల మండల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సుజాత పాల్, మాజీ ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు పొనుగోటి వెంకటరావు, యన్నం రాధాకృష్ణారెడ్డి, షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై ప్రత్యేక తనిఖీలు

- 'ప్రజాశక్తి' కథనంపై స్పందించిన అధికారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట
విద్యుత్ చౌర్యానికి వీల్లేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని ఆ శాఖ ఈఈ సిహెచ్ రమేష్, డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. 'యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం' శీర్షికన 'ప్రజాశక్తి'లో గురువారం ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. శుభ కార్యాలు, ఇతర భారీ కార్యక్రమాలు చేసుకునేవారు విద్యుత్ వినియోగించుకున్నందుకు గాను తాత్కాలిక ఛార్జీల కింద చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తమ సిబ్బందితో ప్రత్యేకంగా తనిఖీలు చేయిస్తామని తెలిపారు.



వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-అచ్చంపేట
అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా రేపూడి అంటోనీ నక్షత్రం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఫాదర్ రేపూడి రాయప్ప ఆధ్వర్యంలో 250 మంది వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేపూడి జైపాల్ విజయలక్ష్మి, గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్ జిల్లా అడిషనల్ ఎస్పీ రేపూడి నవీన్ చక్రవర్తి, డాక్టర్ ప్రణయ దీపిక, ఎన్నారై రేపూడి వినయ్ సావంత్ సింధియా, ఫ్రాన్సిస్ శాంతమ్మ పాల్గొన్నారు.

జోరుగా రహదారి మరమ్మతు పనులు

ప్రజాశక్తి-ఈపూరు



దెబ్బతిన్న తారు రోడ్లకు మరమ్మతు పనులను గురువారం ప్రారంభించామని ఆర్అండ్‌బి ఏఈఈ నవ్య అన్నారు. వినుకొండ-కారంపూడి- మాచర్ల రోడ్డులో వినుకొండ నుంచి వనికుంట, వనికుంట నుంచి బొమ్మ రాజుపల్లి, బొమ్మ రాజుపల్లి అటవీ ప్రాంతం నుంచి కారంపూడి సమీపంలోని సిమెంట్ ఫ్యాక్టరీ వరకు మరమ్మతుల కోసం రూ.228 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈపూరు నుంచి ముప్పాళ్ల, భద్రుపాలెం నుంచి బొమ్మరాజుపల్లి వరకు రోడ్డుపై గుంతలు పూడ్చేందుకు రూ.60 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అన్నిచోట్ల పనులు ప్రారంభించామని, త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.




రబీ పంటల బీమా తప్పనిసరి

ప్రజాశక్తి-నాదెండ్ల
నాదెండ్ల మండలంలోని సాతులూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ రబీ కాలంలో వేసిన వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల బీమా చేయించుకోవాలని రైతులకు సూచించారు. మొక్కజొన్న, శనగ, కంది పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యం, పురుగుమందుల వినియోగంపై వివరించారు. పల్నాడు జిల్లా ఫ్యూచర్ జనరల్ కంపెనీ ప్రతినిధి లింగయ్య , గ్రామ వైస్ సర్పంచ్ నార్నె శరబయ్య, వ్యవసాయ సహాయకులు వి.వేణుగోపాల్, బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్
మండల పరిధిలోని గొట్టిపాళ్ల, మరసపెంట గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామస్తులు పలు సమస్యలపై తహసీల్దారు బాషాకు ఆరు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వచ్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాజబోయిన మధు, ఎస్టీ సెల్ జిల్లా సెక్రటరీ మూడవ వజ్రం నాయక్, నియోజకవర్గ చెంచు నాయకుడు రావుల కొండలు, సీనియర్ అసిస్టెంట్ వలి, వీఆర్వో యలమంద తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాలు..
ప్రజాశక్తి - వినుకొండ
మండలంలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని 175 ఎకరాలను ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేశారు. రీ సర్వే పేరుతో బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో అనేక అక్రమాలు జరిగాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వై.వెంకటేశ్వరరావు, జి.రామకృష్ణ, సురభి వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం : సిపిఐ

ప్రజాశక్తి - దాచేపల్లి :
అధికారం లేకపోయినా ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని ఆ ఆర్టీ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత లైబ్రరీ సెంటర్లో ఉన్న కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బంగ్లా సెంటర్లోని సిపిఐ అమరవీరుల స్తూపం వద్దకు సాగారు. అనంతరం గురజాల నియోజకవర్గ అధ్యక్షులు మందపాటి రమణారెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ కె. హుస్సేన్, కోలా స్వాతి, వెంకటరావు, బుర్రి కృష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా : యువ కమ్యూనిస్టులు సిపిఐ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆ పారీ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈపూరు : కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తాయని సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావు తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో సీపీఐ వందేళ్ల వేడుక సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిలకాబత్తిన సత్యానందం, సూరే అప్పారావు, దేవతి మహర్ స్వరాజ్, తప్పెట్ల శంకర్, మొండితోక బాబు, ముప్పాళ్ల నాగమల్లేశ్వరరావు, కొప్పెర పరమేశ్ పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న సీపీఐ నాయకులు

మాచర్ల : ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారమని.. కమ్యూనిస్టులు లేకుండా ఏ పోరాటాలూ ప్రజల పక్షాన జరగలేదని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాబురావు, నర్రా రంగస్వామి, సుధాకర్, అనిల్ పాల్గొన్నారు.

సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా సత్తెనపల్లి సిపిఐ కార్యాలయంలో స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పోసిపోగు యిర్మియ పార్టీ జెండాను ఎగరవేశారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సిపిఐ నాయకులు వేణుగోపాల్, తిరుపతిరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణ

శ్రీనివాసరెడ్డికి విద్యారత్న పురస్కారం

ప్రజాశక్తి - పెదకూరపాడు



మండలంలోని 75 త్యాళ్లూరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎ.శ్రీనివాసరెడ్డికి "విద్యారత్న" జాతీయ పురస్కారం ఇస్తున్నట్లు పుడమి సాహితీ వేదిక, తెలంగాణా మానవ హక్కుల ప్రజా పరిరక్షణ కమిటీ గురువారం వెల్లడించింది. విద్యారంగంలో ప్రధానోపాధ్యాయులుగా, వ్యాసకర్తగా చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ఈ నెల 29న ఖమ్మంలో అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీనివాసరెడ్డిని హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు ఎ.తిరుమలేష్, ఆర్.శ్రీనివాస రెడ్డి, పీసీ చైర్మన్ పున్నారావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

చర్చికి వితరణ

ప్రజాశక్తి -దాచేపల్లి
మండలంలోని కేసానుపల్లి గ్రామంలో ఉన్న క్రీస్తు లూథరన్ చర్చికి రూ.35 వేలు విలువ చేసే డెకరేషన్ విద్యుత్తు దీపాన్ని గురువారం పట్టణంలోని ఇరికేపల్లి చెందిన ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, పంచాయతీ కార్యదర్శి నాగేండ్ల రత్నం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రసన్న కుమార్, డెలిగేట్స్ వినుకొండ బాబు, శ్రీపతి కాశయ్య, సర్పంచ్ మీసాల బాబు ఎంపీటీసీ సభ్యులు చెట్టిపోగు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యం దిశగా సాగాలి

ప్రజాశక్తి - వినుకొండ
గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు లక్ష్యంగా దిశగా సాగాలని ప్రముఖ సైకాలజిస్ట్, ఎడ్యుకేషనల్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సంద్ర సూచించారు. స్థానిక గీతాంజలి పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ ఆయన మాట్లాడుతూ చిన్నారులు జీవితంలో ఎదగడం కోసం మంచి లక్ష్యాలను ఏర్పర్చుకోవాలని.. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ భావిభారత పౌరులుగా తమను తాము నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తమకన్నా ఎక్కువ ప్రావీణ్యం కలిగినటువంటి విద్యార్థులతో పోటీ పడాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ వై.శేషగిరిరావు, కరస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ప్రిన్సిపల్ టి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల గోడు పట్టించుకునేదెవరు?

23వ రోజుకు చేరిన ఏసీసీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే పట్టించుకోకపోతే.. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఏసీసీ పోరాట కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీఫెన్ అన్నారు. ఎం.టి.ఎం.సి పరిధిలోని తాడేపల్లి పట్టణంలో ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్లో కలిసి వినతిపత్రం సమర్పించామని చెప్పారు. దీనిపై సానుకూలంగా స్పందించకపోగా.. అసహనం వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు సుమారు 30 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడని చెప్పారు. యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. లేబర్ కోర్టు తీర్పును సైతం పట్టించుకోకపోవడంతో.. కార్మికుల కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో లోకేష్ ఏసీసీ కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని గుర్తు చేశారు. ఎన్నికల వాగ్దానంలో కార్మికులకు ఇచ్చిన మాటను లోకేష్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 330 మంది కార్మికులకు గానూ.. ఇప్పటికే 160 మంది చనిపోయారని తెలిపారు. కార్మికుల కుటుంబాలు వివిధ రకాల అనారోగ్య సమస్యలతోనూ, ఆర్థిక సమస్యలతోనూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీక్షల్లో కె.ఆదినారాయణ, అగ్గయ్య, ఇజ్రాయిల్, సాంబయ్య, రహంతుల్లా కూర్చొన్నారు. అంకయ్య, గురవయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, రమాదేవి, దుర్గాభవాని, శారమ్మ ఇమాంబి, శారయ్య తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చొన్న కార్మికులు

ఉపాధిహామీ పనులను పరిశీలించిన పీడీ

ప్రజాశక్తి-దుగ్గిరాల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో ఏర్పాటు చేసిన పశువుల షెడ్యూలను డ్వామా పీడీ శంకర్ గురువారం పరిశీలించారు. చిలువూరు, తుమ్మపూడి, పెనుమూలి గ్రామాల్లోని హౌసింగ్ కాలనీల్లో ఉపాధి పథకం కింద చేపట్టిన సీసీ రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పెనుమూలి సర్పంచ్ కొరిటాల సురేష్, ఏపీవో మధుబాల పాల్గొన్నారు.



'అల్లక'కు దేవాంగ సంఘం సత్కారం

ప్రజాశక్తి-మంగళగిరి

అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం కోశాధికారి, మంగళగిరికి చెందిన అల్లక నమశ్శివాయను తిరుపతి శ్రీ శ్రీనివాస ఉమా రామలింగేశ్వర దేవాంగ నిత్యాన్నదాన సత్రం శాశ్వత వ్యవస్థాపక ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమించడంపై హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను గురువారం మంగళగిరి కుప్పురావు కాలనీలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు దుశ్శాలువా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బల్ల వెంకటరమణ, అల్లక తాతారావు, గౌరవాధ్యక్షులు మొతికి వీర వెంకట సత్యనారాయణ, గౌరవ సలహాదారులు కోట నాగశ్యామలరావు, బొమ్మన శ్యామ్‌కుమార్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, బొమ్మన రవికుమార్, మాన్యం రాము పాల్గొన్నారు.



దంత వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో కోస్టల్ బ్యాంక్ బ్రాంచ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గురువారం సిబార్ దంత వైద్య కళాశాల సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ కంభంపాటి ఆంజనేయులు తెలిపారు. వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. వైద్య పరీక్షలతోపాటు, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.



250 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి- మేడికొండూరు

పేరేచర్ల గ్రామంలో ఇంటెల్ హైస్కూల్ వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మేడికొండూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు పాములపాటి శివన్నారాయణ, గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ దేవరకొండ రాజ్ కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 250 మంది సద్వినియోగం చేసుకున్నారు. ప్రముఖ గుండె వ్యాధినిపుణులు డాక్టర్ ఐ.మారుతి ప్రసాద్, జి.దీప్తి, సాయి తేజ, గాయత్రి వైద్యసేవలు అందించారు.

ఉచితంగా కుట్టు యంత్రాల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

అంతర్జాతీయంగా మంగళగిరి రోటరీకి గుర్తింపు ఉందని హ్యారీ రగుల్స్-మెంబర్‌షిప్ అట్రాక్షన్ జోనల్ చైర్ ఏజెడ్-1 కందిమళ్ల స్వప్న అన్నారు. గురువారం మంగళగిరిలోని ఎంఎంకే స్టేడియం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ సంయుక్తంగా 10 మంది మహిళా లబ్ధిదారులకు కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడారు. మంగళగిరి రోటరీక్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురళీమోహనరావు, అనిల్ చక్రవర్తి, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, సర్వీస్ ప్రాజెక్టు చైర్మన్ కావరౌతు సుందరయ్య, రొటేరియన్లు నూతలపాటి వెంకటేశ్వరరావు, పారేపల్లి నిరంజన్ గుప్తా, రావెల శ్రీనివాసరావు, జొన్నాదుల భిక్షారావు, చనుమోలు గోపాలరావు, ఉడతా శ్రీనివాసరావు, అందె రేవంత్ కుమార్, కేలావతు సైదానాయక్, గోలి శ్రీకాంత్, నేరెళ్ల బాలాజీ, కొటికలపూడి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి రంగాకు ఘన నివాళి


ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర రాజకీయాలలో వంగవీటి మోహనరంగ మహోజ్వల శక్తి అని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని పాత గుంటూరులోని బాలాజీ నగర్, శ్రీనివాసరావుపేటలో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఎంతో కాలం రాజకీయాలలో లేరని.. చాలా తక్కువ వ్యవధిలోనే ఆయన ఒక ప్రజా నాయకునిగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు, గేదెల నాగరంగమణి, రమేష్ పాల్గొన్నారు.

'వంగవీటి సేవలు మరువలేనివి'

పెదకాకాని : ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా సేవలు మరువలేనివని పలువురు నాయకులు కొనియాడారు. గురువారం పెదకాకానిలోని ప్రధాన కూడలిలో గల వంగవీటి మోహనరంగా విగ్రహానికి ఆయన 36వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగ సానుభూతిపరులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు బందెల ఉదయ శంకర్, ఎస్.శివన్నారాయణ, ఎం.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

మంగళగిరి : వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి కార్యక్రమాన్ని




నివాళులర్పిస్తున్న మేయర్, తదితరులు

మంగళగిరిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించారు. వంగవీటి రాధా ముఖ్యఅతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రంగాకు మంగళగిరితో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగిశెట్టి శ్రావణ్, గోవాడ దుర్గారావు, మలబంటి నాని, బసవ సదా, చిట్టెం అవినాష్, బత్తుల గణపతి, రంగిశెట్టి పెద్దబ్బాయి, సతీష్, ఇండ్ల సత్యం, తెలగనేని విక్కీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

తెనాలిరూరల్ : వంగవీటి మోహన రంగ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయమని ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ మెడికల్ అధికారి జి రాధాబాయి అన్నారు. వంగవీటి మోహన రంగ, సినీ నటి సావిత్రిల వర్ధంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన వంగవీటి రాధారంగా స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.



రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వంగవీటి రాధ



తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో రంగా వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ప్రాతూరు రోడ్డులో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, నాయకులు కాసినేడి బాజీ గంగాధరరావు, కూరపాటి సాంబిరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి, గడ్డం తాతారావు, బి.విజయేందర్ రావు, నల్లపు రాంబాబు, కమ్మిశెట్టి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పంట కోతల అనంతరం డొంక రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-దుగ్గిరాల

కొన్ని ప్రాంతాల్లో పంట కోత అనంతరం డొంక రోడ్ల నిర్మాణం చేపడతామని పంచాయతీరాజ్ ఎస్ఈ జి.బ్రహ్మయ్య తెలిపారు. మండలంలోని చిలువూరు, కొండూరు, పెనుమూరి, రేవేంద్రపాడు, పేరుకలపూడి, పెదకొండూరు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలో చేపట్టిన రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంట సాఫీగా తక్కువ ఖర్చుతో ఇంటికి చేర్చేలా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు డొంక రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనికి ఆహారం పథకం కింద 12 సీసీ రోడ్లు, నాలుగు కల్వర్టులు, 21 డొంక రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కంఠంరాజు కొండూరు గ్రామంలో ఆధునిక పరిజ్ఞానంతో వర్షం కురిసినా మట్టి కాకుండా రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు. దుగ్గిరాల మండలంలో ఏడు కిలోమీటర్ల మేర డొంక రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో డీఈ గుప్తా, ఏఈ గోవర్ధనరావు, కార్యదర్శి ఎం.శరత్, తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూర సీతారామయ్య పాల్గొన్నారు.



యువకవి మధుకు అరుదైన అవకాశం

ప్రజాశక్తి-మంగళగిరి

ప్రజా యువకవి, మంగళగిరి చెందిన జి.మధుకు ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ ఆరవ తెలుగు రచయితల మహాసభలో వేదికపై మాట్లాడే అవకాశం దక్కింది. మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్‌గా ఉన్న మధు.. సుమారు 20 సంవత్సరాలుగా వేలాది కవితలు రచించి, తన కవితా సంపుటులతో కూడిన ఐదు పుస్తకాలను రచించి ఆవిష్కరింపజేశారు. ఆయనకు ప్రపంచ తెలుగు రచయితల మహాసభ వేదికపై మాట్లాడే అవకాశం రావడం పట్ల మంగళగిరి సాహితీ కళావేదిక అభినందనలు తెలియజేసింది. మంగళగిరి ఎన్‌సీసీ రోడ్డులోని బుద్ధ విహార కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, మానవ వికాస మండలి కన్వీనర్ రేఖ కృష్ణ అర్జునరావు, విశ్వశాంతి కళాపరిషత్ కన్వీనర్ పొట్లబత్తుని లక్ష్మణరావు, చైతన్య వీవర్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లక తాతారావు, సందుపట్ల భూపతి, మంగళగిరి సాహిత్య కళావేదిక సభ్యులు జొన్నాదుల నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పథకాల అమల్లో బ్యాంకర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని డీఆర్‌డీఏ పీడీ టి.వి.విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం ఎంపీడీవో కె.శివపార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణాల కోసం వచ్చిన వారిని వెనక్కి పంపవద్దని కోరారు.

సిపిఎం అభిమాని చిన్న ఖాసిం కన్నుమూత

సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం - నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-గుంటూరు , ఫిరంగిపురం

సిపిఎం అభిమాని, సిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి తండ్రి షేక్.చిన్న ఖాసిం(87) అనారోగ్యంతో గురువారం స్వగ్రామం పొనుగుపాడులో కన్నుమూశారు. ఈయన మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈమేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖాసిం కుమారుడు మస్తాన్‌వలి సిపిఎంలోనూ, గ్రామ అభివృద్ధికి తండ్రి ప్రోత్సాహంతో అనేక అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.


చిన్న ఖాసిం (ఫైల్ ఫొటో)

నేడు పొనుగుపాడులో అంత్యక్రియలు

సిపిఎం అభిమాని, ఫిరంగిపురం మండలం పొనుగుపాడు నివాసి, సిపిఎం మండల నాయకులు మస్తాన్‌వలి తండ్రి షేక్ చిన్న ఖాసిం మృతికి పలువురు సంతాపం తెలిపారు. షేక్ చిన్న ఖాసిం అంత్యక్రియలు శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వగ్రామం పొనుగుపాడులో నిర్వహిస్తామని ఆయన కుమారుడు షేక్ మస్తాన్‌వలి తెలిపారు.

నేటి నుండి వర్సిటీలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు

ముఖ్య అతిథిగా హాజరుకానున్న క్రీడాశాఖమంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం నుంచి జూడో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ పోటీలు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎన్. పవన్ సందీప్, సీఈవో వెంకట్ నామిశెట్టిలు తెలిపారు. ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. సీనియర్ కాడెడ్ సబ్ జూనియర్ స్థాయిలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్, గౌరవ అతిథిగా స్పోర్ట్స్అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఏ. రవి నాయుడు, వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పి. ఎస్. గిరీష తదితరులు హాజరవుతున్నారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా యూనివర్సిటీ ఇన్చార్జి వీసి ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య రత్నషీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, గుంటూరు డిఎస్డిఓ పి. నరసింహారెడ్డి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.



చికిత్స చేసిన వెంకట రమణతో వైద్యులు డాక్టర్ రావెళ్ల విష్ణుప్రసాద్ తదితరులు

కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో క్లిష్టమైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక మంగళదాస్ నగర్‌లోని కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో క్లిష్టమైన శస్త్ర చికిత్సను నిర్వహించినట్టు హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రావెళ్ల విష్ణు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వెంకటరమణ అనే 30 ఏళ్ల యువకుడు ద్విచక్ర వాహనంపై గుంటూరు నుంచి మాచర్ల వెళుతుండగా ప్రమాదశాత్తూ అదుపుతప్పి కాలువలో ఇనుప కడ్డీలపై పడిపోయాడు. ఇనుప కడ్డీలు అతని పొత్తికడుపులో గుచ్చుకోవటంతో ప్రాణాపాయం ఏర్పడింది. బాధితుడిని వెంటనే గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్‌కి తీసుకొచ్చారు. శిఖర కిమ్స్ హాస్పిటల్, వైద్య బందం క్లిష్టమైన చికిత్స చేసి, యువకుడి ప్రాణాలను కాపాడారు. పేషంట్ పరిస్థితి మెరుగవడంతో డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించినట్లు డాక్టర్ విష్ణుప్రసాద్ తెలిపారు. ఇంతటి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసినందుకు హాస్పిటల్ డాక్టర్ల బందానికి పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ మల్లంపాటి రాజశేఖర్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వీరబాలల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బాలికా సదనంలో గురువారం వీర బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలికా సదనం, కళాశాల సదనంలోని పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ ఎంఎన్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలలు వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో కృషి చేయాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ 4 గురు బాలలు ఎన్ని కష్టాలు వచ్చినా వారి ధర్మానికి కట్టుబడి, ప్రాణత్యాగానికి వెనుకాడకుండా పోరాడిన నేపథ్యంలో వారి త్యాగానికి గుర్తుగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర బాలల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణాలయాలలో ఆశ్రయం పొందుతున్న బాలలకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమమంలో బాలికా సదనం సూపరింటెండెంట్ జీవన జ్యోతి, కళాశాల వసతిగృహం లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మూర్తి, తదితరులు

నిబంధనల ప్రకారం భవనాలు నిర్మించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్లపై నిర్మాణాలు చేపట్టకుండా పర్యవేక్షించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కమిషనర్ గోరంట్లలోని ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, సెట్‌బ్యాక్, రోడ్ కొలతలు, ర్యాంప్‌లు, డ్రైన్లపై ఆక్రమణలను తనిఖీ చేసి, అనంతరం అనుమతులకు సంబంధించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలన్నారు. రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా సెట్‌బ్యాక్ పోర్షన్‌లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్‌లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్‌మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్‌ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. పర్యటనలో అసిస్టెంట్ సిటి ప్లానర్ మల్లికార్జున, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.


నూతన భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

అన్నదాన సత్రం పునః నిర్మాణానికి శ్రీకారం

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళామాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం పునః నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ - ధర్మాదాయ శాఖ రూ.1 కోటి నిధులతో 2 హాల్స్,11 రూముల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ పూర్వం వివిధ ప్రాంతాల నుండి వచ్చే బాటసారులు వసతి, భోజన సౌకర్యాలకు తీవ్రంగా ఇబ్బంది పడేవారన్న విషయము గ్రహించిన పాటిబండ్ల రఘుపతినాయుడు అనే దాత అమరావతి రోడ్డులోని 1.57 ఎకరాల స్థలాన్ని కేటాయించి సత్రం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాంటి దాతలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ఎక్కువ మంది ముందుకు రావాలన్నారు. నిర్మాణాలు పూర్తయితే వితంతువులకు వసతితో పాటు, దశ దిన కర్మల కార్యక్రమాలు చేసుకోవటానికి అవకాశం ఇస్తారని తెలిపారు. గదులు, హాలు కోసం నామమాత్రపు అద్దె చెల్లిస్తే చాలన్నారు. ఈ.ఓ శ్రీనివాసరావు, కన్నసాని బాజీ, యర్రాకుల శ్రీనివాసరావు,పవన్ వెంకి, గ్యాలెం హనుమంతరావు,విజయలక్ష్మి, సుఖవాసి శ్రీనివాసరావు, కన్నసాని రాజా, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

మలినేని ఫార్మసీలో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళ్ళ ఫార్మసీ కాలేజిలో గురువారం మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ పార్మసీ రంగంలో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే లక్ష్యాలను సులభతరంగా సాధించగలరని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మీరు సాధించలేని లక్ష్యాలను మీ పిల్లలు సాధించాలని ఒత్తిడికి గురి చేయకుండా వారు ఎంచుకున్న మార్గంలో వారికి మార్గదర్శిగా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్, ప్రిన్సిపాల్ జి.సుధాకర్‌రావు, ఫార్మసీ విభాగాధిపతి జి.రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుందరాచారి

విద్యుత్ భారంపై నేడు వైసిపి ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యుత్ ఛార్జీలపై అదనపు భారం వేయడాన్నివ్యతిరేకిస్తూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ఎదుట వైసిపి ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు జరగనున్నాయి. గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక గుజ్జనగుండ్ల సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించనున్నారు. అలాగే గుంటూరు తూర్పు సమన్వయకర్త నూరిఫాతిమా ఆధ్వర్యంలో పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టుపార్టీ నాయకులు తెలిపారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు.

ఘనంగా కొత్త సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ వ్యాపారవేత్త, కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు కొత్త సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెనాలి సుల్తానాబాద్ లో కుమార్ పంప్స్ ఎస్టేట్ సత్సంగ్ హాల్ లో గురువారం ఏర్పాటుచేసిన పుట్టిన వేడుకల్లో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. తొలుత కుటుంబ సభ్యులు, కార్మికులు ఏర్పాటుచేసిన కేక్ ను సుబ్రమణ్యం వారి సతీమణి వసుంధరతో కలసి కేక్ కట్ చేశారు. సుబ్రహ్మణ్యం కుమారులు కొత్త కృష్ణ కుమార్, హరి కుమార్, వాసు బాబు, శేషు బాబు, సోదరీమణి నాగ రత్తమ్మ, చిట్టిబాబు, మనుమలు, మనుమరాళ్ళు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ తినిపించారు. కుమార్ పంప్స్ ఇండస్ట్రీ స్థాపించిన కొత్త సుబ్రహ్మణ్యం అంచెలంచెలుగా ఎదుగుతూ వేలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని పట్టణ ప్రముఖులు తెలియజేశారు. అంతేకాకుండా కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ను శాఖోపశాఖలుగా విస్తరించడంతో పాటు కార్మికులతో మమేకమై పరిశ్రమల ఎదుగుదలలో కీలక భూమిక పోషించారని వక్తలు కొనియాడారు. తెనాలి ఆర్టిఒ రాఘవరావు, చెంచు పేట బ్రాంచ్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రెడ్డి, మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొలసాని రామ్ చంద్, ఓంకార్ ప్రసాద్, మేకా దినేష్ కుమార్, పి శ్రీనివాసరావు, కల్యాణి, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.


కుటుంబ సభ్యులతో కేక్ కత్తిరిస్తున్న కొత్త సుబ్రహ్మణ్యం